సమగ్ర సర్వేకు సర్వం సిద్ధం

- పలు మండలాల్లో సిబ్బందికి శిక్షణ ఇస్తున్న అధికారులు
- రేపటి నుంచి సర్వే ప్రారంభం



ఆర్మూర్‌లో మాట్లాడుతున్న అధికారులు



శిక్షణ శిబిరానికి హాజరైన సిబ్బంది

ఆర్మూర్‌టౌన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు మున్సిపల్ పరిధిలో అధికారులు పూర్తి ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ఈనెల 1నుంచి ఎన్యుమరేటర్లు ఇంటింటికీ తిరిగి యజమానుల వివరాలు సేకరించి స్టిక్కర్లను అంటించారు. ఈ సర్వేలో ప్రభుత్వ ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ, కార్యకర్తలు, ఆశా వర్కర్లు, బీఎల్వోలు శిక్షణ తీసుకొని సర్వేకు సిద్ధమవుతున్నారు. అధికారులు ఇంజనీరింగ్ కళాశాలలో, బాలాజీ ఫంక్షన్‌హల్‌లో సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. దరఖాస్తులోని 75 అంశాలకు సంబంధించిన వివరాలను ఎన్యుమరెటర్లు ఇంటింటికి తిరిగి వివరాలు సేకరించనున్నారు. ఈనెల 6నుంచి సర్వే ప్రారంభం కానుండగా.. 18వ తేదీలోగా పూర్తి చేయాల్సి ఉంటుంది. ఎన్యుమరేటర్ రోజుకు 10 నుంచి 20కుటుంబాలకు సంబంధించిన వివరాలు సేకరించాలి. అయితే క్షేత్రస్థాయిలో సూపర్‌వైజర్లు వారికి దిశానిర్దేశం చేస్తూ ఉంటారు. మున్సిపల్ కమిషనర్ రాజు సమక్షంలో ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో 36 వార్డులలో సర్వే చేయనున్నారు. సుమారు 20వేల కుటుంబాలు ఉండగా.. సూపర్ వైజర్‌లు 14మంది, ఎన్యుమరేటర్లు 140మంది సర్వేలో పాల్గొననున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

ప్రజలు సహకరించాలి



ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని 36 వార్డులలో చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించి వివరాలను ఇవ్వాలి, ఎన్యుమరేటర్లు పక్కాగా ఎటువంటి తప్పులు లేకుండా ప్రజల నుంచి సమాచారం సేకరించాలి.

– రాజు, మున్సిపల్ కమిషనర్, ఆర్మూర్

బోధన్ పట్టణంలో..



బోధన్: పట్టణంలోని లయన్స్ కంటి ఆస్పత్రి ఆడిటోరియం హాల్‌లో సోమవారం బోధన్, సాలూర మండలాల సర్వే ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ విఠల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని వర్గాల ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల వివరాల సేకరణకు నిర్వహించనున్న సమగ్ర కుటుంబ సర్వేను పక్కా నిర్వహించాలన్నారు. సర్వే మార్గదర్శకాలను సిబ్బంది ఖచ్చితంగా పాటించాలన్నారు. తహసీల్దార్ శశిభూషణ్, ఎంపీడీవో బాల గంగాధర్, ఎంఈవోలు నాగయ్య, రాజ మంజూష, మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్ మండలంలో..

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్‌లోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం సమగ్ర ఇంటింటి సర్వేపై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారులు సర్వే ఎలా చేయాలనే దానిపై ఎన్యుమరేటర్లకు శిక్షణనిచ్చారు. ఆర్మూర్, ఆలూర్ మండలాల అధికారులు, సిబ్బంది తదితపాల్గొన్నారు.

రెంజల్ మండలంలో..

రెంజల్(బోధన్): రెంజల్‌లోని రైతుల వేదికలో సోమవారం సర్వేలో పాల్గొనే మండలంలోని ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రతీ అంశంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సిబ్బందికి సూచించారు. సర్వే ద్వార ప్రభుత్వ పథకాలు చివరి



కుటుబం వరకు అందించే అవకాశం ఉంటుందని, సర్వేను పక్కాగా నిర్వహించాలని సూచించారు. ఎంపీడీవో వెంకటేశ్‌జాదవ్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, పీఆర్టీయూ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సోమలింగంగౌడ్, కిషోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రుద్రూర్: కోటగిరి, వర్ని మండల పరిషత్ కార్యాలయాల్లో సోమవారం సర్వే నిర్వహించనున్న సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా అధికారులు వారికి పలు సూచనలు, సలహాలు చేశారు. ఎంపీడీవోలు శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశం, ఎంఈవోలు సాయిలు, శ్రీనివాస్ రావ్, టీచర్లు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఉత్తమ ఫలితాలు సాధించాలి



కోటగిరి(రుద్రూర్): కస్తూర్బా విద్యాలయాలు పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని జీసీడీవో భాగ్యలక్ష్మీ సూచించారు. కోటగిరి, రుద్రూర్ మండల కేంద్రాల్లోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలను సోమవారం వారు పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థుల ప్రగతిని తెలుసుకున్నారు. ప్రత్యేకాధికారిణీ సవిత రాణి, శ్యామల, అధ్యాపకులు ఉన్నారు.

ఆర్ఐపై చర్యలు తీసుకోవాలి



రుద్రూర్: పోతంగల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌పై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు. ఈమేరకు పోతంగల్‌లో సోమవారం వారు ఆందోళన నిర్వహించి, తహసీల్దార్ మల్లయ్యకు ఫిర్యాదు చేశారు. ధ్రువీకరణ పత్రాల జారీలో నిబంధనల పేరుతో తీవ్ర జాప్యం చేస్తున్నారని, సరైన కారణాలు తెలపకుండానే తిరస్కరిస్తున్నారని ఆరోపించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో ఫిర్యాదు చేయడానికి బోధన్ తరలివెళ్లారు.

సీపీఎస్ ఉద్యమకారుడినే మండలికి పంపండి



నందిపేట్(ఆర్మూర్): ఆదిలాబాద్-కరీంనగర్-మెదక్-నిజామాబాద్ ఉపాధ్యాయ శాసన మండలికి జరగబోవు ఎన్నికలలో సీపీఎస్ ఉద్యమకారుడైన తనను గెలిపించి మండలికి పంపాలని ఎమ్మెల్సీ అభ్యర్థి కృష్ణారావు కోరారు. మండలంలోని తల్వేద ఉన్నత పాఠశాల, ఐలాపూర్ జూనియర్ కళాశాల, మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పాత పెన్షన్ సాధన జరగాలంటే సీపీఎస్ అభ్యర్థిని మండలికి పంపాలని కోరారు. నాయకులు గడ్డం భూమన్న సాయన్న, మైకేల్, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పశు వధశాల శుభ్రంగా ఉంచాలి



రుద్రూర్: మండల కేంద్రంలోని పశు వధశాలను శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని ముస్లింలు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు సోమవారం మజీద్ కమిటీ ఆధ్వర్యంలో ఎస్సై సాయన్నకు, తహసీల్దార్ తారాబాయికి వినతి పత్రాలు అందజేశారు. ముస్లింలు మహ్మద్ యూనుస్, సయ్యద్ ముల్తాని ఇమ్రాన్ ఖాద్రి, నిస్సార్ ఖాద్రి, వజీద్ అలీ ఉన్నారు.

రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి



బోధన్: అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు సోమవారం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయ అధికారికి వినతి పత్రం అందించారు. జిల్లా అధ్యక్షుడు శంకర్‌గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్లకు రూ. 2లక్షలు, ఆయాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తామని అంగీకరించిందని, ఆరు నెలలు గడిచిపోయినా ఒక్క పైసా చెల్లించలేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సమస్యలను పరిష్కరించాలన్నారు.

రోడ్లపై వానర సైన్యం



ఆర్మూర్‌టౌన్: పట్టణంలో ప్రతిరోజు కోతులు రోడ్లపై ఉంటూ ప్రజలపై దాడులు చేస్తున్నాయి. దీంతో ఉదయం వాకింగ్‌కు వెళ్లే ప్రజలు వానర సమూహాన్ని చూసి భయపడుతున్నారు. అటువైపు వెళ్లాలంటే జంకుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కోతుల నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఆధ్యాత్మికం..

■ శివాలయంలో ప్రత్యేక పూజలు



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్ధుల గుట్టపై గల శివాలయంలో సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీకమాసం సందర్భంగా దీపారాధన చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ రాజు పాల్గొని స్వామివారికి అభిషేకం చేశా రు. నందీశ్వర మహారాజ్ సమక్షంలో స్వామివారి ఉత్సవ విగ్రహాలకు ఆలయ పరిసర ప్రాంతాల్లో ప ల్లకీసేవ వనిర్వహించారు. అనంతరం భక్తులు తీర్థప్రసాదాలతో పాటు అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

■ శ్రీ చక్రేశ్వర శివాలయంలో..



బోధన్‌రూరల్: పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివాలయంలో సోమవారం భక్తులు ప్రత్యేక అభిషేకాలు, పూజలు, దీపోత్సవం నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

■ నేటి నుంచి కోటిలింగేశ్వరస్వామి జాతర

కమ్మర్‌పల్లి: మండలంలోని చౌట్‌పల్లిలో నేటి(మంగళవారం) నుంచి శ్రీ ఉమాపార్థీవ కోటి లింగేశ్వర స్వామి జాతర నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు భువన గంగాప్రసాద్ దీక్షిత్ ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి రోజు ఉదయం శివదీక్ష మాలధారణ, గ్రామ దేవత పోచమ్మకు సారే సమర్పణ, బుధవారం మహాగణపతి పూజ, దీపారాధన, అగ్ని ప్రతిష్ఠ, గణపతి హోమం, రుద్ర హోమం, శ్రీచక్ర కుంకుమార్చన, గురువారం శ్రీఅన్నపూర్ణ కోటి లింగేశ్వరస్వామి కల్యాణోత్సవం, శుక్రవారం పూర్ణాహుతి, అశ్వ వాహనంపై స్వామి వారి ఊరేగింపు తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

■ ఘనంగా భీమన్న పండుగ



నవీపేట: మండల కేంద్రంలోని తడగామా కాలనీలో సోమవారం ఆదివాసీ నాయక్ పోడ్ గిరిజన సేవా సమితి ఆధ్వర్యంలో భీమన్న పండుగను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో భక్తులు పూజలు చేసి, నైవేధ్యాలు సమర్పించారు.

■ కొనసాగుతున్న మహా రుద్రయాగం



బాల్కొండ: మండల కేంద్రంలో అమృతదార సేవా సంస్థ ఆధ్వర్యంలో పండితుడు హరచారి నారాయణ సమక్షంలో చేపట్టిన మహా రుద్రయాగం సోమవారం కొనసాగింది. మృత్యుంజయ మంత్రం తోపాటు, వేద మంత్రోచ్ఛరణల మధ్య యాగాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

జనావాసాల మధ్య రైస్‌మిల్ వద్దు



కమ్మర్‌పల్లి: మండలంలోని ఉప్లూర్‌లో జనావాసాల మధ్య రైస్‌మిల్‌ను ఉంచొద్దని, దూరంగా తరలించాలని గ్రామస్తులు కోరారు. ఈమేరకు వారు సోమవారం తహసీల్దార్ ఆంజనేయులకు వినతిపత్రం అందజేశారు. నిబంధనలకు విరుద్ధంగా రెండు టన్నుల సామర్థ్యంతో ఉన్న రైస్‌మిల్ నుంచి దుమ్ము, దూళి రావడంతో శ్వాస సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నామని ప్రజలు వివరించారు. గ్రామస్తులు పోతు గణేష్, జిందం రమేష్, తక్కూరి లింగన్న, దేవ్ భూమన్న, తక్కూరి హన్మాండ్లు పాల్గొన్నారు.

బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి



పెర్కిట్/మోర్తాడ్: తెలంగాణ గ్రామీణ బ్యాంకు ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు చైర్మన్ శోభ అన్నారు. మోర్తాడ్‌లో, ఆలూర్ మండలం మచ్చర్ల గ్రామంలో సోమవారం బ్యాంకు శాఖలను ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా శోభ మాట్లాడుతూ.. రైతులకు పంట రుణాలు, వ్యాపారులకు అభివృద్ధి కోసం రుణాలు, గ్రామీణ యువత ఉపాధి కోసం రుణ సదుపాయం ఇలా ఎన్నో రకాల సేవలు అందిస్తున్నామని తెలిపారు. నిర్మల్ రీజియన్ ఆర్ఎం డీవీఎస్ రామారావు, ఎస్ఎంవో అభినయ్ రెడ్డి, బ్యాంకు అధికారులు నాగేందర్ రెడ్డి, నరేంద్ర, సుధీర్, అనిల్ కుమార్, సురేందర్ రెడ్డి, నవీన్, రవీందర్ రెడ్డి, వీడీసీ అధ్యక్షుడు నారాయణ, రాజ్ కుమార్, భోగ ధరణి, ఆనంద్, తీగెల సత్యనారాయణ, జక్కం అశోక్ పాల్గొన్నారు.

సంక్షిప్తం

అమరవీరుల సంస్మరణ సభ



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్‌లో సోమవారం పీడీఎస్‌యూ ఆర్మూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో విప్లవ విద్యార్థి అమర వీరుల సంస్మరణ సభ నిర్వహించారు. ఈసందర్భంగా మార్నింగ్ వాక్ నిర్వహించి, అమరులకు నివాళులు అర్పించారు. నాయకులు ప్రిన్స్, సూర్య శివాజీ, సాయి, ర హమాన్, కళ్యాణ్, నితిన్, గణేష్, నిషాంత్, రాహుల్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎంఎంఎస్ మెటీరియల్ అందజేత

నందిపేట్ (ఆర్మూర్): మండలంలోని తల్వేద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్ఎంఎస్ స్కాలర్‌షిప్ పరీక్షకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు లక్కంపల్లి గ్రామానికి చెందిన బొల్లపల్లి సంతోష్‌గౌడ్ స్టడీ మెటీరియల్ అందించారు. హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు

మాక్లూర్: మండలంలోని వల్లభాపూర్ గ్రామంలో సోమవారం మండల పశువైద్యురాలు ఉమా సహేర్ ఆధ్వర్యంలో సిబ్బంది పశువులకు గాలికుంటు టీకాలు వేశారు. పశువైద్యసిబ్బంది వినిత, కల్యాణి, అహ్మద్‌పాష, గంగాధర్, శ్యామల, పుష్ప, మహేశ్వరి, సుధీర్, సలీం, లక్ష్మి పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

ఎడపల్లి(బోధన్): మండలంలోని ఠానాకాలన్ గ్రామంలో పలువురు బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకులు అందజేశారు. మాజీ సర్పంచ్ ఎర్ర అబ్బాయి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, ఉప సర్పంచ్ గంగాధర్, నాయకులు ఆకుల మనోజ్, బాగాగౌడ్, మంగల్‌పాడు అబ్బులు, మెట్టు రాజు,గంగాధర్ ఉన్నారు.

సన్మానం

కమ్మర్‌పల్లి: సెంకడరీ గ్రేడ్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన ఉప్లూర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు మాసం శ్రీనివాస్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన కమ్మర్‌పల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు దోస్‌పాల్ అశోక్‌లను ఉపాధ్యాయులు సోమవారం సన్మానించారు. జిల్లాధ్యక్షుడు పసుపుల ప్రసాద్, ప్రధాన కార్యదర్శి సంతోష్, ఉపాధ్యక్షుడు రాధాకిషన్, కోశాధికారి గుజ్జేటి రవీందర్, మండలాధ్యక్షురాలు శ్యామల పాల్గొన్నారు.

నియామకం



బాల్కొండ: సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నిర్మల్ జిల్లా అధ్యక్షుడిగా ముప్కాల్ మండలం వెంచిర్యాల్ గ్రామానికి చెందిన పాశపు చిన్నారెడ్డి నియమితులయ్యారు. ఈమేరకు సోమవారం హైదరాబాద్‌లో రాష్ట్ర అధ్యక్షుడు కొప్పుల విజయ్‌కుమార్ ఆయనకు నియామక పత్రం అందజేశారు. సౌత్ ఇండియా చైర్మన్ గంప హనుమగౌడ్, ప్రధాన కార్యదర్శి మనోహర్, జిల్లా డైరెక్టర్ శామంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం మగ్గిడి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి హిమతేజా, శ్రీనిధి జాతీయ స్థాయి అండర్-17 వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు పీఈటీ మధుసూదన్ సోమవారం తెలిపారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఈ నెల 6నుంచి నిర్వహించే జాతీయస్థాయి పోటీల్లో వారు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులను హెచ్ఎం హరిత, పీఈటీ మధుసూదన్, గ్రామస్తులు అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు..



మాక్లూర్: కల్లెడి ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని రవిత్రయని రాష్ట్ర స్థాయి అండర్ 17 బాలికల విభాగంలో హాకీ పోటీలకు, బాలుర విభాగంలో హర్షిత్‌రెడ్డిలు ఎంపికైనట్లు పీడీ సురేందర్ సోమవారం తెలిపారు. ఈసందర్భంగా వారిని హెచ్ఎం, ఉపాధ్యాయులు, వీడీసీ సభ్యులు అభినందించారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి





హెగ్డోలిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్మన్ హన్మంతు.. బాగేపల్లిలో..

రుద్రూర్: ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటి చైర్మన్ హన్మంతు అన్నారు. పోతంగల్ మండలం హెగ్డోలి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించి, మాట్లాడారు. రైతులు కొనుగోలు కేంద్రాలు వినియోగించుకుని మద్దతు ధర పొందాలని సూచించారు. నాయకులు పుప్పాల శంకర్, మున్నంగి శ్రీనివాస్ రావ్, కేంద్రం ఇన్‌చార్జి సుధాకర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

రెంజల్(బోధన్): మండలంలోని బాగేపల్లి, దండిగుట్ట గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకేపీ ఏపీఎం చిన్నయ్య ప్రారంభించారు. రైతులు నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధరతో పాటు బోనస్ పొందాలని ఆయన సూచించారు. నాయకులు సురేందర్‌గౌడ్, సాయిబాబగౌడ్, సీసీలు భాస్కర్, శివ తదితరులు పాల్గొన్నారు.



మోతెలో..

రుద్రూర్: కోటగిరి మండలం కొత్తపల్లి, కోటగిరిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం తహసీల్దార్ గంగాధర్ పరిశీలించారు.

వేల్పూర్: మండలంలోని మోతె గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వేల్పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొత్తింటి ముత్యంరెడ్డి, సొసైటీ చైర్మన్ మోతె రాజేశ్వర్ పరిశీలించారు. రైతులందరి ధాన్యం కొనుగోలు చేసేంత వరకు కేంద్రం కొనసాగుతుందని వారు పేర్కొన్నారు. నాయకుడు భగవాన్‌దాస్, తదితరులు ఉన్నారు.

మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్ట్



వేల్పూర్ పోలీస్‌స్టేషన్‌లో మాజీ సర్పంచులు

ఆర్మూర్‌టౌన్/బోధన్‌రూరల్/బాల్కొండ/వేల్పూర్: ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గాల్లో సోమవారం వివిధ గ్రామాల తాజా మాజీ సర్పంచులను పోలీసులు అరెస్టు చేసి, స్థానిక పోలీస్‌స్టేషన్లకు తరలించారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులు విడుదల చేయాలంటూ రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సర్పంచులు ఆందోళనకు దిగారు. ఈక్రమంలో హైదరాబాద్‌లో మాజీ సర్పంచ్‌లు తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి వెళ్లకుండ ఆయా గ్రామాల్లోని తాజా మాజీ సర్పంచులను పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన బిల్లులను కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వకుండా కాలపయాన చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు.

అరెస్టులు అక్రమం..

కమ్మర్‌పల్లి: సర్పంచ్‌లకు బిల్లులు చెల్లించకుండా వారిని అరెస్ట్ చేయడం అక్రమమని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రేగుంట దేవేందర్ విమర్శించారు.



మెండోరా మండలంలో

మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పెండింగ్ బిల్లులను చెల్లించడం లేదని రాష్ట్రవ్యాప్తంగా సర్పంచులు నిరసన కార్యక్రమానికి పూనుకుంటే ఓర్వలేని సీఎం రేవంత్ రెడ్డి పోలీసులకు హుకుం జారీ చేసి వేకువ జామున సర్పంచ్, ఉప సర్పంచ్‌లను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. నాయకులు కొత్తపల్లి రఘు, మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్స్ విడుదల చేయాలి



ఆర్మూర్: రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను తక్షణమే విడుదల చేయాలని అఖిల భారత ప్రగతిశీల విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సాయికుమార్, అనిల్ డిమాండ్ చేశా రు. ఆర్మూర్‌లో సోమవారం నూతన కమిటీ విస్తతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యారంగ సమస్యలపై ఏఐపీఎస్‌యూ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. అనంతరం నూతన డివిజన్ కమిటీని ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులుగా దినేష్, గోపాల్ సింగ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు. నాయకులు గణేష్, సిద్ధు, నిఖిల్, సంధ్య, మౌనిక ఉన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్

పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1	సింగం అగైన్ (హిందీ)-1.00 7.35 భూల్ భూలయ్యా-3 (హిందీ) - 4.10 10.45
స్క్రీన్-2	లక్కీ భాస్కర్(తెలుగు) -9.45 1.00 4.15 7.30 10.45
స్క్రీన్-3	అమరన్ (తెలుగు) -12.00 2.30 7.00 10.30
స్క్రీన్-4	క (తెలుగు) - 11.50 3.05 9.45 శ్రీమురళి బఘీర (తెలుగు) - 6.20

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	లక్కీ భాస్కర్ (తెలుగు)-10.40, 1.35, 4.35, 7.30, 10.30
స్క్రీన్-2	సింగం అగైన్(హిందీ)-10.35,7.30 క - (తెలుగు) - 01.40 అమరన్ - (తెలుగు) - 4.30 భూల్ భూలయ్యా-3(హిందీ)-10.50
స్క్రీన్-3	అమరన్ - (తెలుగు) - 10.10, 1.20, 10.30 భూల్ భూలయ్యా-3(హిందీ)-4.40 క - (తెలుగు) - 7.30 అమరన్(తెలుగు)-10.30



పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	భూల్ భూలయ్యా (హిందీ)-9.35 4.10 సింగం అగైన్(హిందీ)-1.00, 7.35,10.45
స్క్రీన్-2	సింగం అగైన్ (హిందీ)-9.25 క(తెలుగు)-12.35,7.15 శ్రీ మురళి బఘీర(తెలుగు)-3.50 భూల్ భూలయ్యా(హిందీ)-10.30
స్క్రీన్-3	బఘీర - (తెలుగు)- 12.10, 3.35, 7.00, 10.25
స్క్రీన్ -4	అమరన్(తెలుగు)-9.50 1.20 7.25 10.55 వెనమ్ ది లాస్ట్ డ్యాన్స్(ఇంగ్లీష్)-4.50
లలితామహల్	దేవర పార్ట్-1 (తెలుగు)
దేవి	లక్కీ భాస్కర్ (తెలుగు)
నటరాజ్	అమరన్ (తెలుగు)
విజయ్	క (తెలుగు)

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	81,900	వెండి(కిలో)	1,03,000
22 క్యారెట్స్	75,572		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800